# ఆడజన్మ

వాట్లగంటి లక్ష్మణరావు



ఆంధ్ర నాటక కళాపరిషత్తు వార్షికోత్సవాలకు పాలకొల్లు వెళ్ళివచ్చి పట్టుమని పదిమాసాలైనా కాలేదు.

వింత పరిస్థితి విషమ సంకటంలో ఉన్నాను. పరిషత్తులో నాటకాలు, నాటికలు ఎన్నో ప్రదర్శించారు. 'కుక్కపిల్ల దొరికింది' నాటిక చూచాను. ఆనందమనిపించింది. బొండాడ గుప్తగారు మాకు వసతి సౌకర్యాలు కొంతేరులో ఓ మిత్రుని ఇంట ఏర్పాటు చేశారు. ఆ యింటివారికి మేము అతిధులము. మర్యాదలు అతిగానే జరుగుతున్నాయి. విజయవాడలో మంచినీటికి కటకటలాడుతున్న మాకు ఆరగా ఆరగా అర అర కాకుండా ఫుల్‌గా నారికేళాలందిస్తున్నారు. రాత్రంతా పొద్దుపోయేవరకూ కళారాధన, విమర్శ విపులీకరణ.

పగలంతా విశ్రాంతి. కొబ్బరి తోటలు. పచ్చని విమ్మ. జామ పండ్ల తోటలు-మాద కాలు. మత్తు పదార్థాలు లేకుండానే మత్తెక్కించాయి.

'కుక్క' నాటిక గురించి పరిశీలన జరుగుతుండగా మా అభ్యాగతి ఆనందంగా, "మీ మా పరిచయాలు పది కాలాలపాటు కొనసాగాలని గురుతుగా ఓ కుక్క పిల్లనిస్తున్నా"నని ఆనందాన్ని వ్యక్తపరచాడు. అతిధి సత్కారాలకు వళ్ళు మరచిన నేను 'అన్నదక ఆవిడకేమి తెలుసు ఆడది అన్న హాజంతో, 'మొగవాడిని. పది ప్రదేశాలు తిరుగుతున్నవాడిని నాకు తెలియనిది ఈవిడకేం తెలుసు; వంకాయ పులుసు' అని ఆత్రేయ వంకాయ గురుతు చేసుకున్నాను. వంకాయంటే గురుతు కొచ్చింది. నాకు అక్షరాభ్యాసము చేసిన మా గురువుగారి భార్య రాజమ్మగారు మా ఆవిడ నప్పుడప్పుడూ "కోడలు పిల్లా మా వాడికి శనగపప్పు వంకాయ కూర చాలా యిష్టము. వండిపెడుతున్నావా లేదా" అని నిలదీసి నిగ్గదీసి మరీ అడుగుతూండేది.

వంకాయని కొట్టిపారేసినా ఆవిడ దానము వస్త్రదానము విన్నానుగాని కుక్కపిల్లదానమేమిటి? కుక్క కాదు గౌరీ స్వరూప స్వీకారము' అనుకుంటూ స్వీకరించి రైలు ఎక్కాను. పరిషత్తు న్యాయ నిర్ణేతలైన కొడాలి ఆదిశేషయ్య, పోలవరపు సూర్యప్రకాశ రావుగారల ప్రశంస కూడా పొందిందా కుక్క. ఇంటికి రాగానే వీధి గుమ్మంలోనే హారతిచ్చింది శ్రీమతి. "మనకున్న ఆడ సంతానము చాలకనా మరో గౌరిని తెచ్చారు. అందునా ఆడ కుక్కను తెలిసి తెలిసి ఎవరేనా తెచ్చుకుంటారటండీ" అని దిష్టి తీసింది.

ఆవిడ అన్నదాంట్లో అంతరార్థం బోధప చెప్పిన దానిలో ఏదో సూక్ష్మముందని గ్రహించాముకాని బయటపడలేదు.

కాలచక్రం తిరుగుతోంది. కుక్కపిల్ల విశ్వాస వినయాలతో ముద్దుగానూ, గోముగానూ పెరుగుతోంది తిరుగుతోంది. ఏదైనా విశ్వాసము గల జంతువని మురిసిపోతున్నాము. అనుకోకుండా ఇంటిచుట్టూ కుక్కల జోరు పెరిగిందో రోజు. అవగాహన చేసుకున్నాము దానికి తోడు కావాలని ఉబలాట పడుతోందని . ముద్దుముద్దు చిన్నచిన్న టామీలను పెడుతుందని మురిసిపోయాను, ముందుచూపు లేనివాడిని! ముందుందిలే ముసళ్ళ పండుగన్న మా శ్రీమతి హెచ్చరికను పెడచెవినిపెట్టా.

ముచ్చటగా మూడోనెల నిండిందో లేదో రాత్రికి రాత్రి ఒకటిగాదు రెండుగాదు పంచ పాండవులని వదిలేసింది భూమీమ్మీద.

నలుగురు స్త్రీ దేవతలు, ఒకడు మాత్రం మగధీరుడు. మా శ్రీమతి ముఖం మబ్బు కప్పినట్లయింది. "ఏమండీ కాళ్ళగోళ్ళనాడు చెపితే విన్నారుకాదు. ఇప్పుడు కట్నాలిచ్చినా వీటిని తీసుకెళ్ళే నాధుడుండడు. పనివున్నా లేకున్నా మీకోసం వచ్చే అతిధులకే లీటరు పాలు చాలడంలేదు. మళ్ళీ యీ సంతానానికి మరో లీటరటండీ! ఏదైనా ఆడపిల్లకయినా కట్నమిస్తే ఏ కపివరుడో దొరుకుతున్నాడు.

మరి వీటిని ఏ కట్నాలిత్తో పంపుతారో. ఎవరు తీసుకుంటారో ఆ దేముడికే ఎరుక" అంటోంది.

నాకు కూడా అనాలోచనగా ఉంది, అగమ్యంగానూ ఉంది. మెరుపులాంటి ఆలోచన తట్టింది. "ఏమేవ్ యీ ఏడు పరిషత్తు నూజివీడులో యం.ఆర్. అప్పారావుగారి ఆధ్వర్యంలోనే జరగబోతోంది. అందులో పూసల రాసిన 'కుక్కలను వదిలేయండి' నాటిక కూడా ఉంది. ఆ రోజున ఎంచక్కా వాటినన్నిటినీ అక్కడ వదిలేయచ్చు" అన్నా.

ఆవిడ మండిపడింది. "కట్నాలు తేని ఆడపిల్లలను చంపినట్లు వాటిని చంపుతారా! నూజివీడులో వదిలేయద్దు, నగర పాలక సంస్థకు అప్పజెప్పావద్దు. ఈ రోజు నుంచి కాఫీ, టీలు మానేయండి. వాటికన్ని పాలు పోయాలి.

"మీది ప్రకటనల వ్యాపారమేగదండీ ఓ ప్రకటన యివ్వండి 'అమాయకులారా ఆడపిల్లను కనకండి ఆడ కుక్కపిల్లను పెంచకండి' అని." అంటూ ఓ ఉచిత సలహా పారేసింది.

"మార్చి ఆఖరుగదండీ మీకు విధేయుడు కాని సేవకుడికి బోనస్‌గా కుక్కపిల్లలివ్వచ్చే యండీ" అనివీన్ని ముక్తాయించింది.